సాక్షి చిత్తూరు

ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024



కోర్టు కాంప్లెక్స్ ప్రారంభం

చిత్తూరులో నూతనంగా నిర్మించిన కోర్టు కాంప్లెక్సును సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించారు. - 8లో



శాస్త్రోక్తంగా సంకటహర చతుర్థి

కాణిపాకం వినాయస్వామి ఆలయంలో శనివారం శాస్త్రోక్తంగా సంకటహర చతుర్థి వ్రతం జరిపించారు. - 8లో



వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భారీగా వైఎస్సార్‌సీపీలో శనివారం చేరారు. - 8లో

న్యూస్‌రీల్

మానవత్వం పరిమళించె!



గాయపడిన యువకుడికి సాయం చేస్తున్న కృపాలక్ష్మి

గంగాధర నెల్లూరు : స్థానిక జెడ్పీ హైస్కూల్ వద్ద చిత్తూరు–పుత్తూరు రహదారిపై ఓ యువకుడు ప్రమాదానికి గురయ్యాడు. అదే సమయంలో అటుగా వస్తున్న వైఎస్సార్‌సీపీ జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ఈ విషయం గమనించారు. వెంటనే అక్కడ ఆగి గాయపడిన యువకుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సకాలంలో చికిత్స చేయించి మానవత్వం చాటుకున్నారు. అనంతరం ఆస్పత్రి ఖర్చులకు నగదు సాయం అందించారు. ఇంకా ఏదైనా అవసరం ఉంటే తనకు ఫోన్ చేయాలని సూచించారు.

ఇంటర్ సప్లిమెంటరీకి పకడ్బందీ ఏర్పాట్లు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీవీఈఓ సయ్యద్ మౌలా తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మే 24వ తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనునన్నట్లు వెల్లడించారు. ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఈ మేరకు ప్రభుత్వ కళాశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

రేపటి వరకు ఉపసంహరణకు గడువు

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. శనివారం చిత్తూరు అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎంపీ ఇందుమతి అనే అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఈ మేరకు ఆర్‌ఓ శ్రీనివాసులుకు లిఖిత పూర్వకంగా తెలియజేశారు. 28 వ తేదీ ఆదివారంసెలవురోజు కావడంతో ఉపసంహరణ ప్రక్రియ ఉండదు. చివరి రోజైన ఈ నెల 29 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు పలువురు అభ్యర్థులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకునే అవకాశముంది. అనంతరం అదే రోజు బరిలో ఎంత మంది అభ్యర్థులు ఉంటారో తెలియనుంది.

జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఎన్నికల తనిఖీలకు నియమించిన వివిధ బృందాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న నగదు, ఇతర వస్తువులను సీజ్ చేస్తున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో రూ.1,47,59,230 లను సీజ్ చేసినట్లు కలెక్టరేట్ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 47 కేసులకు సంబంధించి విచారణ నిర్వహించి రూ.9,00,7180 లను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇంకా 14 కేసులను విచారణ చేయాల్సి ఉందని వివరించారు.

అంగన్‌వాడీలు, కాంట్రాక్టు ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

చిత్తూరు కలెక్టరేట్ : అంగన్‌వాడీలు, కాంట్రాక్టు ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు చేపడతున్నారు. వీరిని ఎన్నికల విధులకు వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులిచ్చింది. ఆ మేరకు జిల్లాలో అంగన్‌వాడీలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలు సేకరించి వారి నుంచి ఫారమ్–12 సేకరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట బందోబస్తు



అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ మణికంఠ

చిత్తూరు అర్బన్: ఓట్ల లెక్కింపు, ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ మణికంఠ తెలిపారు. శనివారం చిత్తూరు సమీపంలోని ఎస్వీసెట్ ఇంజినీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరంతర బందోబస్తుతో పాటు సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో భద్రత కల్పించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎస్పీ అరీపుల్లా పాల్గొన్నారు.

హామీతానందం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై మేధావులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసం చంద్రబాబులా అలవిగాని హామీలిచ్చి చివరకు చేతులెత్తేసే రకం కాదని వెల్లడిస్తున్నారు. జగన్ మాటంటే.. మాటేనని.. ఆయన చెప్పారంటే.. చేస్తారని స్పష్టం చేస్తున్నారు. సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యంగా మేనిఫెస్టో రూపొందించారని బడుగులు సంతోషపడుతున్నారు. ఇది పేదల అభ్యున్నతి వారి తలసరి ఆదాయం పెంచడమే ధ్యేయంగా సంక్షేమ ఫలాల లబ్ధిని పెంచారని ఆనందిస్తున్నారు. ఇచ్చిన హామీలన్నీ వంద శాతం అమలు చేస్తారనే నమ్మకం ఉందని చెబుతున్నారు. జగన్ అంటే నమ్మకానికి ప్రతిరూపమని, ఆయన వెంటే ఉంటామని ప్రకటిస్తున్నారు. శనివారం విడుదలైన వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో జనరంజకంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్

జనరంజకంగా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో

- తిరుపతిలో స్కిల్ వర్సిటీ నిరుద్యోగులకు వరం
- ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంచడమే లక్ష్యం
- ఉద్యోగులకు సముచిత ప్రాధాన్యం
- మహిళాసాధికారతే ధ్యేయం
- రైతులు, బడుగు, బలహీన వర్గాలకు ప్రోత్సాహం
- సీఎం జగన్ హామీలపై సర్వత్రా హర్షం



భవిష్యత్‌ను చూపిస్తోంది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో అద్భుతంగా ఉంది. ఆచరణ సాధ్యమైనవే ఆయన ఇందులో పొందుపరిచారు. ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తి జగన్. పెన్షన్ల పెంపు, రైతు భరోసా వంటి ఎన్నో పథకాలు చెప్పింది చెప్పినట్లు అమలు చేసి చూపించారు. ఇప్పుడు విడుదల చేసిన మేనిఫెస్టో కూడా పేదల అభ్యున్నతికి దోహదపడేలా ఉంది. చంద్రబాబు మాదిరిగా హామీలు ఇచ్చి, వాటిని తుంగలో తొక్కే రకం కాదు జగనన్న. విద్య, వైద్యం, మహిళలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన మేనిఫెస్టో అందరికి మేలు చేకూరేలా భవిష్యత్‌ను చూపిస్తోంది. – రాధాకృష్ణ, గుత్తార్లపల్లె, కుప్పం మండలం

జగనన్న మాటకు కట్టుబడతారు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పరు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారు. అలాగే మళ్లీ అదే హామీలను మరికొంత పెంచి అమలు చేస్తానని హామీ ఇచ్చారు. జగనన్న మాటకు కట్టుబడతారు. చంద్రబాబు మాదిరిగా ఓట్ల కోసం ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చే రకం కాదు. 2014లో ఇచ్చిన హామీలనే చంద్రబాబు అమలు చేయలేదు. ఇప్పుడు ఇస్తున్న సూపర్ సిక్స్ పథకాలు కూడా అంతే సంగతి. అమ్మ ఒడి సొమ్మును రూ.17 వేలకు పెంచడం ఆనందంగా ఉంది. – రజిత, కృష్ణమూర్తి కాలనీ, రొంపిచెర్ల

బాబు హామీలు నెరవేరవు



చంద్రబాబు ఇచ్చిన హామీలు మేనిఫెస్టోలో ఉంటాయంతే.. అవి ఎప్పటికీ నెరవేరవు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఆయన ఇష్టమొచ్చినట్లు హామీలు ఇచ్చేస్తారు. తర్వాత వాటిని పట్టించుకోరు. గతంలో ఎన్నిసార్లు చూడలేదు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నీ నెరవేర్చారు. నేను గతంలో మండల కార్యాలయానికి వెళ్లి పింఛన్ తీసుకునేదాన్ని. గత ఐదేళ్లుగా వలంటీరు మా ఇంటికే ఒకటో తేదీనే వచ్చి పింఛన్ ఇస్తున్నాడు. అలాగే మాట ప్రకారం పింఛన్ పెంచి నెలకు రూ.3 వేలు ఇస్తున్నారు. త్వరలో మరో రూ.500 పెంచుతామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మాలాంటి వృద్ధులపై ఇంతగా అభిమానం చూపినవాళ్లు ఎవరూ లేరు. – రాజేశ్వరి, చిత్తూరు

రైతు భరోసా పెంపు హర్షణీయం



వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ అన్నదాతకు మరింత మేలు చేయాలని రైతు భరోసా సాయాన్ని రూ.13,500 నుంచి రూ.16వేలకు పెంచడం హర్షణీయం. మేనిఫెస్టోలో వ్యవసాయ రంగాన్ని మరింత ప్రోత్సహించడానికి పెట్టుబడి నిధిని పెంచి అండగా నిలుస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతులు నానా అవస్థలు పడ్డారు. చంద్రబాబు చిన్నచూపు చూడడంతో అప్పుల పాలయ్యారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మా పరిస్థితి మెరుగుపడింది. ఆర్థికంగా బలపడేందుకు వెసులుబాటు వచ్చింది. – సి.వీరయ్య, రైతు, ఆవుల పెద్దిరెడ్డిగారిపల్లె, పులిచెర్ల మండలం

చెప్పాడంటే.. చేస్తాడంతే



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజా ఆమోదయోగ్యమైంది. గత ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల ద్వారా బడుగు,బలహీన వర్గాల వారు అత్యధికంగా లబ్ధి పొందారు. ఈసారి మేనిఫెస్టోలో ఆ పథకాల లబ్ధిని మరింత పెంచడం అభినందనీయం. జగన్ చెప్పాంటే.. చేస్తాడని గట్టి నమ్మకం ఉంది. చంద్రబాబులా సాధ్యం కాని హామీలను గుప్పించి తర్వాత మాట మార్చడం జగనన్నకు తెలియదు. టీడీపీ మేనిఫెస్టోలో ఏం పెట్టినా జనాలు విశ్వసించరు. జగనన్న పాలనలోనే పేదలకు న్యాయం జరిగింది. – శంకర్‌నారాయణ, రామకుప్పం

జగనయ్య అంటే ధీమా



నేను కూలి పనులు చేసుకుని పొట్టపోసుకుంటా. వేరే జీవనాధారం లేదు. ఒక్క రోజు కూలికి వెళ్లకపోతే ఆ రోజు పూట గడవని పరిస్థితి. నాలాంటి వాళ్లకి జగనయ్య అంటే ఒక ధీమా. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పాలనలో ఏ రోజు పేదలకు మంచి చేసిన పాపాన పోలేదు. కరోనా సమయంలో నా కుటుంబం ఎలా గడుస్తుందా అని బాధపడుతున్న సమయంలో ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేసి ఆదుకుంది. నాకు ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ అందించింది. జగన్ ఎప్పుడూ అబద్ధాలు చెప్పడు....మోసం చేయడు. పేదల కష్టాలు ఆయనకు బాగా తెలుసు. ప్రస్తుతం ఇచ్చిన హామీలన్నీ గెలిస్తే కచ్చితంగా నెరవేరుస్తారన్న నమ్మకముంది. – కస్తూరి, చిత్తూరు

రైతులకు మేలు చేసేలా...



సీఎం వైఎస్ జగన్ విడుదల మేనిఫెస్టో రైతులకు మళ్లీ మేలు చేసేలా ఉంది. ఆయన గత ఐదేళ్లల్లో కూడా రైతులను అనేక రకాలుగా ఆదుకున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా మాకెంతో సాయం చేశఋరు. చంద్రబాబు ఇస్తున్న హామీలన్నీ డమ్మీనే. 2014 ఎన్నికల తర్వాత చంద్రబాబు రైతులకు ఏం చేశారో చూశాం. రైతు రుణ మాఫీ పేరుతో మమల్ని మోసం చేశారు. ఈ సారి ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు కేజీ బంగారం ఇస్తామన్నా రైతులు నమ్మే పరిస్థితుల్లో లేరు. జగనన్న ఇచ్చిన హామీలను వంద శాతం నమ్మొచ్చు. – వెంకటేష్, చిత్తూరు

మహిళా పక్షపాతి జగన్



గతంలో చంద్రబాబు ప్రభుత్వం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని అక్కచెల్లెమ్మలను మోసం చేసింది. అంతటితో ఆగకుండా ఎన్నికల సమయంలో పసుపు–కుంకువు పేరుతో మళ్లీ మోసం చేయాలని చూసింది. అయితే జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటించారు. డ్వాక్రా రుణాలను సైతం విడతల వారీగా మాఫీ చేశారు. సున్నావడ్డీ, చేయూత, ఈబీసీ నేస్తం, అమ్మ ఒడి తదితర పథకాలను అమలు చేసి మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. వాటిని మళ్లీ కొనసాగిస్తానని చెప్పడం అభినందనీయం. ఆయన మేలు ఎప్పటికీ మరువలేం. మహిళా పక్షపాతి అని జగన్ నిరూపించుకున్నారు. – నారాయణమ్మ, బందార్లపల్లె, పెద్దపంజాణి మండలం

జగనే సీఎంగా ఉండాలి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏదైనా చెబితే తప్పకుండా చేస్తారనే నమ్మకం అందరిలోనూ ఉంది. ఆయన మేనిఫెస్టోను ఎంతో పవిత్రంగా భావిస్తారు. అందుకే 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారు. పింఛన్ మొత్తం చెప్పినట్లే పెంచుకుంటూ వచ్చారు. జనవరి నుంచి రూ.3వేలు ఇస్తున్నారు. ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో రూ.3 వేల నుంచి రూ.3,500లకు పెంచుతున్నట్లు హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారు. చంద్రబాబు తన జీవితంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. మాలాంటి పేదలు సంతోషంగా జీవించాలంటే జగనే సీఎంగా ఉండాలి. – మునినాథయ్య, పాదిరికుప్పం, కార్వేటినగరం మండలం

బాబును ఎప్పటికీ నమ్మలేం



2019 ఎన్నికల సమయంలో జగన్ రైతులకు ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో చేశారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం, ఆర్బీకేల ద్వారా సహకారం, పంట బీమా, నష్ట పరిహారం వంటి వాటితో రైతులను కష్టాల నుంచి గట్టెక్కించారు. ప్రతి గ్రామంలోనూ అందుబాటులో విత్తనాలు, ఎరువులు ఉంటున్నాయి. దీనికంటే గొప్పగా చేసే నాయకుడు ఈ రాష్ట్రానికి దొరకడు. తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోను వంద శాతం నెరవేరుస్తారని నమ్ముతున్నాం. నీ మేనిఫెస్టోలో నిజం ఉంది. అవన్నీ కూడా అమలుకు సాధ్యపడేవిగా ఉన్నాయి. చంద్రబాబు ఇచ్చే హామీలను చూస్తుంటే ఓట్లు దండుకోవడానికే అనే విధంగా ఉన్నాయి. బాబును ఎప్పటికీ నమ్మలేం. – లక్ష్మీపతి, చిత్తూరు

హామీ ఇస్తే జరిగిపోయినట్టే



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో సందేహం అనే పదానికి తావు ఉండదు. అందులో హామీ ఇస్తే అది జరిగిపోయినట్టే. చెయ్యగలిగిందే ఆయన చెబుతారు. చెప్పినదాన్ని తప్పకుండా అమలు చేస్తారు. చంద్రబాబు ఇచ్చే మేనిఫెస్టో ఇప్పటి వరకు అమలు చేసిన దాఖలాలు లేవు. ఓట్ల కోసం ఏదైనా చేసేస్తానని చెప్పేసే నాయకుడు చంద్రబాబు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి మేనిఫెస్టోలో పొందుపరిచేది జగన్‌మోహన్ రెడ్డి. అందుకే ఆయన మేనిఫెస్టోలో చెప్పింది చేస్తున్నారు. అందరి మన్ననలు పొందుతున్నారు. – కుమారస్వామి, విశ్రాంత రైల్వే ఉద్యోగి, బుగ్గ అగ్రహారం, నగరి మండలం

కచ్చితంగా నెరవేరుస్తారు



2019 ఎన్నికల సమయంలో జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ దాదాపు అమలు చేశారు. అందులో మహిళకు ఇచ్చిన హామీలన్నీ కూడా వంద శాతం పూర్తి చేశారు. మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తిగా జగనన్న ముద్ర వేసుకున్నారు. 2014 ఎన్నికలప్పుడు చంద్రబాబు అబద్ధపు మాటలు చెప్పి మమ్మల్ని నట్టేట ముంచారు. అప్పుల పాలు చేశారు. ఇప్పుడు ఆయన ఎన్ని కబుర్లు చెప్పినా నమ్మే ప్రసక్తే లేదు. జగనన్న వెంటే ఉంటాం. ఆయన విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నమ్మశక్యంగా ఉన్నాయి, జగనన్న ప్రకటించారంటే కచ్చితంగా నెరవేరుస్తారు. – చిన్నరాణి, చిత్తూరు

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట ఇచ్చారు అంటే అమలైనట్లే అన్నంత విశ్వాసం, నమ్మకం ప్రజల్లో ఉంది. ఓట్ల కోసం ఆయన ఎలా పడితే అలా హామీలు ఇవ్వరు అమలు చేసేందుకు ఏవి వీలవుతాయో వాటినే మేనిఫెస్టోలో పెడతారు. ఇచ్చిన మాటపై నిలబడాలన్న సంకల్పం ఆయనలో ఉంది. చెయ్యగలిగినవే చెప్పాలి, చెయ్యలేనివి చెప్పకూడదు అని ముందుగా ఆయన నమ్ముతారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మా జగనన్న. ఆయనకు ప్రతి ఒక్కరూ సలాం చెయ్యాల్సిందే. – వీరయ్య, టైలర్ల సంఘం కార్యదర్శి, నగరి

నమ్మకానికి ప్రతిరూపం



జగనన్న మేనిఫెస్టో అంటే కాగితంలోని అక్షరాలు కావు. అది శాసనమే. ఆయన చెప్పాంటే చేస్తారంతే. అందులో ఉన్న ప్రతి అంశం నెరవేరుతుంది. జరగదని చెప్పేవారు ఎవరూ ఉండరు. దేశ రాజకీయ చరిత్రలోనే మేనిఫెస్టోలో పెట్టిన హామీల్లో 99శాతం నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుంది. రైతు పక్షపాతి కనుకే రైతు భరోసా సొమ్మును రూ.13,500 నుంచి రూ.16వేలకు పెంచారు. ఇది అన్నదాతలకు ఎంతో వెసులుబాటు ఇస్తుంది. పెట్టుబడికి వెతుక్కునే అవసరం తప్పుతుంది. జగనన్న అంటే నమ్మకానికి ప్రతిరూపం అని మా ఊర్లో అందరం అనుకుంటూ ఉంటాం. – సుబ్రమణ్యం, రైతు, నింద్ర

అమ్మ ఒడితో ఆనందం



జగనన్న మాట ఇస్తే ఇక అమలైనట్లే అని అందరం నమ్ముతాం. అసలు అమఒడి లాంటి పథకం ఇవ్వవచ్చనే ఆలోచనే ఎవరికీ రాలేదు. అసలు ఇలాంటి విశిష్ట పథకం అమలు చేయగలరా అని తొలుత అపనమ్మకంగా ఉండేది. అయితే జగనన్న పూర్తిస్థాయిలో అమలు చేసి చూపించారు. ఇప్పుడు అమ్మఒడి నగదు పరిమితిని రూ.17వేలకు పెంచడం ఆనందంగా ఉంది. అలాగే ప్రతి పథకాన్నీ మహిళల పేరిట ఇవ్వడంతో జగనన్నకు మాపై ఉన్న అభిమానం ఏంటో తెలుస్తోంది. మేనిఫెస్టోలో జగనన్న ఒక హామీ పెట్టారంటే కచ్చితంగా అమలు చేసి తీరుతారు. – శ్రావణి, బజారువీధి, చౌడేపల్లె

బాబువి మోసపు మాటలు



ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన నాయకుడు జగనన్న. 2014లో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో ఒకటైనా నెరవేర్చిన పాపాన పోలేదు. 2019లో జగనన్న మేనిఫెస్టోలో పెట్టినవాటితోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా అన్నీ అమలు చేసేవే పేర్కొన్నారు. చంద్రబాబు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ మోసపు మాటలు చెబుతున్నారు. ఆయనను నమ్మితే కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్లే. – భువనేశ్వరి, ముంగరమడుగు, బంగారుపాళెం మండలం

బడుగుల బంధువు జగనన్న



ఎన్నికల ప్రచారానికి వచ్చిన డిప్యూటీ సీఎం నారాయణస్వామికి నృత్యాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

గంగాధర నెల్లూరు : పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని, బడుగుల బంధువుగా పేరుపొందారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొనియాడారు. శనివారం మండలంలోని పాతపాళ్యం, కొత్త వెంకటాపురం, పాత వెంకటాపురం పంచాయతీల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నేత శంకర్ మొదలియార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టి స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మాట్లాడుతూ కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇలాంటి ప్రజా ప్రభుత్వంపై బురదజల్లేందుకు అన్ని పార్టీలు ఏకమయ్యాయని ఆరోపించారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరికి దళితులంటే చిన్నచూపని విమర్శించారు. దళిత నేతను భువనేశ్వరి దూషించడం దారుణమని మండిపడ్డారు. గతంలో కూడా టీడీపీ నే చింతమనేని ప్రభాకర్ దళిత ఎంఆర్‌ఓ వనజాక్షిపై దాడి చేశారని గుర్తు చేశారు. అదే జగనన్న ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట వేశారని, అన్ని రంగాలల్లో ప్రోత్సహించారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమార్తె కృపాలక్ష్మిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేల్కూరు బాబురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కోదండన్ తదితరులు పాల్గొన్నారు.

27 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఉద్యోగులపై అధికారులు వేటు వేస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు చిత్తూరులో ఇద్దరు, కుప్పంలో 6, నగరిలో 4, పుంగనూరులో 15 మంది మొత్తం మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను విధుల నుంచి తప్పించారు. అలాగే కుప్పం,, పుంగనూరులో ఒకరు చొప్పున ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేశారు.

విసిగిస్తున్న ‘టెలీకాలర్స్’



టీడీపీ పేరుతో వచ్చిన కాల్

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల వేళ టెలీ కాలర్స్ విసిగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల ప్రచారం మాటేమో కాని సమయం సందర్భం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఫోన్ కాల్స్ వస్తుండంతో ఉక్కిరి బిక్కిరవుతున్నామని మండిపడుతున్నారు. ముఖ్యంగా టీడీపీ పేరిట అధికంగా కాల్స్ వస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

చరిత్ర సృష్టించేలా మేనిఫెస్టో అమలు



పోస్టర్లు విడుదల చేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నెరవేరుస్తారని, చరిత్ర సృష్టించేలా 2019 మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నీ అమలు చేశారని మంత్రి, వైఎస్సార్‌సీపీ నగరి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌కే రోజా తెలిపారు. శనివారం వడమాలపేట మండలం టీసీ అగ్రహారం, ఎస్సీ ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మంత్రి మాట్లాడుతూ జగనన్న నేడు విడుదల చేసిన మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు, అన్ని రంగాలకు పెద్దపీట వేశారని వెల్లడించారు. మరో ఐదేళ్ల పాటు అన్ని సంక్షేమ పథకాల అమలుకు జగనన్న గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఫలితంగా అర్హత ఉన్న ప్రతి ఇంటికీ రూ.లక్షల్లో లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు. జగనన్న తన ఐదేళ్ల పాలనలోనే అద్భుతాలు చేశారని చెప్పారు. ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రధానమంత్రి మోదీ సైతం ప్రశంసించారని తెలిపారు. గత చంద్రబాబు పాలనలో సంక్షేమం ఊసే లేదని, అభివృద్ధి అటకెక్కిందని విమర్శించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అభివృద్ధి జరగాలన్నా మరోసారి జగనన్నకు సీఎంగా, తనకు మూడోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం జయహో జగనన్న పోస్టర్లను ఆవిష్కరించారు.

విశ్వసనీయత అంటేనే జగనన్న

నగరి : విశ్వసనీయత అంటేనే జగనన్న అని, అందుకే 2019 మేనిఫెస్టోని ఒక చేత్తో పట్టుకుని 99శాతం హామీలు నెరవేర్చామని వివరిస్తూ.. మరో చేత్తో 2024 మేనిఫెస్టోలోని అంశాలను ప్రకటించారని తెలిపారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఇదే విధంగా గతంలో టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో.. ఇప్పుడు విడుదల చేసే మేనిఫెస్టోను చూపే దమ్ము చంద్రబాబుకు ఉందా అని సవాల్ విసిరారు.

క్లుప్తంగా

పండుగలా కోర్టు కాంప్లెక్స్ ప్రారంభం



హైకోర్టు సీజే జస్టిస్ ఠాకూర్‌కు జ్ఞాపిక అందచేస్తున్న జిల్లా జడ్జి భీమారావు

చిత్తూరు అర్బన్: చిత్తూరులో కొత్తగా నిర్మించిన ప్రధాన న్యాయస్థాన నూతన భవనాల సముదాయ ప్రారంభోత్సవం శనివారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గవాయ్, జస్టిస్ భట్టితో పాటు, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఇతర న్యాయమూర్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ మణికంఠ సాదర స్వాగతం పలికారు. జిల్లా పోర్ట్‌పోలియో జడ్జి జస్టిస్ రఘునందన్‌రావుతో పాటు జిల్లా జడ్జి భీమారావు హాజరయ్యారు. న్యాయస్థానాల సముదాయ ప్రాంగణంలో న్యాయమూర్తులకు వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం న్యాయమూర్తులు కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. న్యాయమూర్తులను జిల్లా జడ్జి సన్మానించి, శ్రీవారి ప్రతిమలను బహూకరించారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు



వైఎస్సార్‌సీపీలో చేరిన ఓబనపల్లె టీడీపీ నాయకులతో విజయానందరెడ్డి



పార్టీలో చేరిన మాపాక్షి వాసులతో విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్ : జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం అందులో భాగంగా చిత్తూరు మండలం ఓబనపల్లెలో రమేష్, నరేంద్ర, సాయి, భాస్కర్, రాధాకృష్ణ, కృష్ణయ్య, గుణశేఖర్, విజయ్‌కుమార్, జ్యోతి, శివాజీ, వెంకటేష్, సునీత, పూజిత, లత, ఆదెమ్మ, దుర్గ, దీపిక, సునీత, వసంత, రోజా, సావిత్రి, మాధవి, ధన, వల్లియమ్మ, శ్రీదేవి, మాధవితో పాటు మొత్తం 42 మంది పార్టీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మాపాక్షి ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకులు కార్పొరేటర్ బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో మౌనిష్, లక్ష్మణ్, హరి, జగదీష్, చిట్టి, వినోద్, షరీఫ్, గిరి, మదన్, భరత్‌తోపాటు మొత్తం 13 మంది ఉన్నారు. గుడిపాల మండలం నంగమంగళం పంచాయతీకు చెందిన టీడీపీ నాయకులు జయవేలు ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి తదితరులు పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

మళ్లీ సొంతగూటికి..

గంగనపల్లెకు చెందిన సయ్యద్ అబ్దుల్‌మాలిక్‌కు టీడీపీ నేతలు ఇటీవల బలవంతంగా కండువా కప్పి తమ పార్టీలో చేరినట్లు ప్రచారం చేశారు. అసలు విషయం గ్రహించిన అబ్దుల్ తాను వైఎస్సార్‌సీపీలో ఉన్నానని తెలిపారు. శనివారం ఈమేరకు విజయానందరెడ్డిని కలిసి పార్టీలో మళ్లీ చేరిపోయారు.



ఖాజీ అబ్దుల్‌మాలి



ధనంజయరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ శ్రేణులు

యాదమరి మండలంలో..

యాదమరి(బంగారుపాళెం):మండలంలోని 14 కండ్రిగ ముస్లిమ్ వాడకు చెందిన 10 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి వారికి కడువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రలోభాలకు లొంగం

గంగవరం : మండలంలోని మామడుగు పంచాయతీ కోటగురివేపల్లెకు చెందిన కొందరు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు టీడీపీ నేతలు ఇటీవల బలవంతంగా పచ్చ కండువాలు వేశారు. టీడీపీలో చేరినట్టు పచ్చ పత్రికల్లో వార్తలు రాయించుకున్నారు. దీంతో మనస్తాపం చెందని సదరు కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, గిరి రాజారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.



నాయకుల సమక్షంలో తిరిగి సొంతగూటికి చేరిన కోటగురివేపల్లె వాసులు

శాస్త్రోక్తంగా సంకటహర చతుర్థి



సామూహిక వ్రతంలో పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు



స్వర్ణరథంలో విహరిస్తున్న స్వామివారు

కాణిపాకం: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శనివారం సంకటహర చతుర్థిని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలోని మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. 10 గంటలకు చతుర్థి సందర్భంగా శ్రీవినాయస్వామి ఉత్సవమూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చి ఆస్థాన మండపంలో కొలువుదీర్చారు. అనంతరం వేదపండితులు భక్తులతో సామూహిక చతుర్థి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఉదయం 10–30 గంటలకు, సాయంత్ర 5 గంటలకు రెండుసార్లు వ్రత పూజలను నిర్వహించారు. ఈ సామూహిక పూజలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సంకటహర చతుర్థి వ్రత పూజలను ఆర్జిత సేవగా దేవస్థానం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రతి పౌర్ణమి అనంతరం నాలుగో రోజు వచ్చే రోజున సంకట హర చతుర్థి వ్రత పూజలను దేవస్థానం నిర్వహిస్తోంది.

ఆలయంలో రద్దీ

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. సంకటహర చతుర్థితో పాటు సెలవులు కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. స్వామి దర్శనార్థం ఉదయం నుంచి రాత్రి వరకు భారీగా భక్తులు క్యూకట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. ఆలయ పరిసరాలు భక్తజన సందడిగా కనిపించాయి.

నేత్రపర్వంగా స్వర్ణరథోత్సవం

కాణిపాకం: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శనివారం రాత్రి సంకటహర చతుర్థిని పురస్కరించుకుని స్వర్ణరథోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వర్ణ రథాన్ని పరిమళభరిత పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం రథంలో సర్వాలంకార శోభితుడైన శ్రీవినాయక స్వామిని ఆశీనులను చేసి పూజలు చేశారు. తదుపరి తిరుమాడ వీధుల్లో భక్తుల జై గణేష్ నామస్మరణల నడుమ రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి
ఈ-ఎబి బిల్డింగ్స్, ఎస్.వి.యూనివర్సిటీ
తిరుపతి - 517502

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -వేలం ప్రకటన [illegible]

1) శాఖపేరు మరియు వివరాలు:తిరుపతి శాఖ(05591), 1-1-12-13, ప్రధాన శాఖ, [illegible], తిరుపతి, తిరుపతి జిల్లా-517501 ఫోన్: 9137105591

[illegible] 517503

బకాయి మొత్తం తేది:31.03.2024 నాటికి రూ.50,42,059.71 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

[illegible]

రిజర్వు ధర రూ.34,19,000.00 ధరావత్తు: రూ.3,41,000.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.34,000.00

2) శాఖపేరు మరియు వివరాలు : [illegible] శాఖ(17411), 14-1246, [illegible], చిత్తూరు, చిత్తూరు జిల్లా - 517002, ఫోన్: 9653217411

[illegible] 517128

బకాయి మొత్తం తేది: 31.03.2024 నాటికి రూ.20,76,175.53 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

[illegible]

రిజర్వు ధర రూ16,10,000.00, [illegible] ధరావత్తు: రూ.1,51,000.00 బిడ్ ఇంక్రిమెంట్: 15000.00

ఈ-వేలం తేది మరియు సమయం: 14.05.2024 ఉ.12.00 గంటల నుండి సా.5.00గంటల వరకు [illegible] https://ibapi.in [illegible] https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp [illegible]

ప్రదేశం: తిరుపతి, తేది :26.04.2024 సం॥ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సోనియా కాళ్లు పట్టుకుంది కిరణే!

పుంగనూరు : రాష్ట్రంలో స్వార్థ రాజకీయాలకు ఆధ్యుడు కిరణ్‌కుమార్‌రెడ్డి అని, ఊసరవెల్లిలా రంగులు మార్చడం ఆయన నైజమని, ముఖ్యమంత్రి పదవి కోసం సోనియాగాంధీ కాళ్లు పట్టుకున్నారని చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప మండిపడ్డారు. శనివారం పట్టణంలోని నక్కబండలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం రెడ్డెప్ప మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత కిరణ్‌కుమార్‌రెడ్డికి లేదని స్పష్టం చేశారు. డీసీసీ అధ్యక్షుడుగా పనిచేసినప్పుడు కూడా పెద్దిరెడ్డి ఏనాడూ స్వార్థం కోసం ఆలోచించలేదని, పార్టీ కోసమే కృషి చేశారని తెలిపారు. పదవుల కోసం శత్రువులతో కూడా చేతులు కలిపే నీతిమాలిన చర్యలు కిరణ్‌కు మాత్రమే సాధ్యమని విమర్శించారు. ముఖ్యమంత్రిగా జిల్లాకు చేసింది శూన్యమని, ముఖ్యమంగా పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో కిరణ్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్లు మనోహర్, రేష్మా, మైనార్టీ సెల్ కార్యదర్శి రషీదాబేగం, నాయకులు ఖాదర్‌బాషా, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.



సోనియా కాళ్లు పట్టుకున్న కిరణ్ ఫొటో చూపుతున్న ఎంపీ రెడ్డెప్ప

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

బంగారుపాళెం: మండలంలోని గుండ్లకట్టమంచి వద్ద చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో గుర్తుతెలియని వృద్ధురాలు(70) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వృద్ధురాలు రోడ్డు పక్కన నడిచి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొన్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళెం ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు. మృతురాలి ఒంటిపై పసుపు రంగు జాకెట్, ఎర్ర చీర ఉందని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

WANTED
పుత్తూరులో...
SPOKEN ENGLISH
క్లాసులు చెప్పుటకు ఫ్యాకల్టీ కావలెను.
(MATHS, PHYSICS, ENGLISH)
జీతం: 15 వేలు నుంచి 25 వేలు
8331815939 9440126719

సీజ్ చేసిన వాహనాలు ఇప్పిస్తానని మోసం

పలమనేరు : వివిధ కేసులు సీజ్ చేసిన వాహనాలకు తక్కువధరకే ఇప్పిస్తానంటూ పలువురిని మోసం చేసిన కానిస్టేబుల్ వ్యవహారం శనివారం పలమనేరులో వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. పలమనేరు నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లెలో కానిస్టేబుల్‌గా పనిచేసి ఆపై ఎస్టీఎఫ్‌లో ఉండి ప్రస్తుతం సస్పెన్షన్ ఉన్న ప్రకాష్ అనే వ్యక్తి స్థానికంగా చాలామందితో కలివిడిగా ఉండేవాడు. ఎప్పుడు చూసినా యూనిఫామ్‌తోనే కనిపించేవాడు. దీంతో అందరూ ఇక్కడి పోలీసేనని నమ్మారు. ఇలా ఉండగా పదిరోజుల క్రితం తనకు తెలిసిన వారికి ఫోన్లు చేసి స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాలను తక్కువ రేటుకు ఇప్పిస్తానంటూ నలుగురి వద్ద రూ.1.60లక్షలను తీసుకున్నాడు. వారం గడిచినా ప్రకాష్ పట్టించుకోలేదు. దీంతో అనుమానం వచ్చిన బాధితులు విచారిస్తే ప్రకాష్‌ది రామసముద్రం మండలమని ఇలాంటి మోసాలు అతనికి కొత్తకాదని, ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో లేడని తెలుసుకున్నారు. దీంతో బాధితులు అరుణ్‌కుమార్, నాగరాజు, సుబ్రమణ్యం, మొగిలీశ్వర పలమనేరు పోలీసులకు ఫిర్యాద చేశారు. దీనిపై పోలీసులు విచారిస్తున్నారు.

1న రెండో ర్యాండమైజేషన్

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ కసరత్తును మే 1వ తేదీన నిర్వహించనున్నారు. అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆర్‌ఓలకు ఈవీఎంలను అప్పగించనున్నారు. ఈ ప్రక్రియ మొత్తం నిఘా నీడలో పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టరేట్ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

WANTED
Excellent Opportunity to all the aspirants who wants to work in reputed institution
TEACHING STAFF:
Intermediate : Mathematics, Chemistry, Botany, Zoology, Civics, English, Telugu & Sanskrit
Degree : Computers, Commerce, Communication Trainer, English
TEACHING STAFF:
Campus Incharge, Administrative Incharge, Operations Manager, Building maintenance Incharge, J.Ls for all subjects, Accountant, Computer Operator, Watchmen, Gents Warden
Interview : 29.04.2024, Monday 9.30am onwards
SEICOM (NAAC Accredited) JUNIOR, DEGREE, PG, PROFESSIONAL ACADEMY TIRUPATI-Annamaiah Circle, M.R.palli
CONTACT: 8333047510

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES

RENT / LEASE
■ Toyota Innova Hicross, Petrol Automatic 7 Seater, Yellow Board with Andhra Permit 2023 New Model White Colour for Rental or Lease. if anyone interested Contact: 8712158058.

Education

COACHING
■ B.Tech పాలిటెక్నిక్, ఇంటర్ సబ్జెక్ట్‌కు కోచింగ్ క్లాసులు ప్రారంభం 29.04.2024. గర్ల్స్‌కు హాస్టల్ వసతి, పూర్ణసాయి కోచింగ్, తిరుమల బైపాస్ ప్రక్క నందు, భవానీనగర్ ,తిరుపతి. 9399919861.
■ SA - English Offline Batch (AP-DSC) English Classes by JAN Sir. 40 days. JAN's Academy, Nalgonda. For Details Contact : 70139 43445 (నూతన బ్యాచ్ ప్రారంభం)

COMPUTER EDUCATION
■ Regd. by Govt.of A.P కోర్సులు: DCA, PGDCA,MS-Office, DTP, Tally, C, C++, Java, Python, Oracle, VB, Spoken English, 663, భవానీనగర్,తిరుపతి, ✆ 9440706077.

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION
■ One Sitting/Regular 10th Inter NIOS APOSS Degree, PG SVU Nagarjuna University Guidelines for B.Tech Failed Students NICC,Tirupati, 9392578108, 9182754522.

ONE SITTING
■ విద్యాసంవత్సరం(2024-25)నష్టపోకుండా 10th,ఇంటర్(Failed)&డిగ్రీ(Recgd.Univ.) ద్వారా Passతో పై చదువులకు కాలేజీల్లో చేరే అవకాశం లేదా ఫీజు వాపస్. ✆ 9985192105.

Real Estate

BUILDING FOR SALE
■ Commercial Building TML Bypass Road, Tirupati 4 Shops & Duplex House North & West Facing Roads 24 hrs Water, Loan Facility Available, ✆ 9492089077.

FLATS FOR SALE
■ Sivajyothi Nagar, Beside TML Bypass, Tirupati, 3 BHK & 2BHK, 24 Hrs Water, Ready to Occupay 100% East Facing Flats for Sale, 9032159999, 7095701056.
■ ఈస్ట్&నార్త్ Face 2 BHK Flats, శ్రీనివాసపురం పార్క్ ప్రక్కన, తిరుపతి New Construction with Quality మెటీరియల్ & Good వాటర్ & వెంటిలేషన్ 5th Slab going. 9949866778.
■ Tirupati - Premium Flats near Delhi public School,High quality, premium Flats Being built by a Structural Engineer, only 4 Flats available. Contact: 93 93 93 99 70.
■ Radheshyam Residency, Flat No. 126,3 BHK, East Facing, 1st Floor, Beside Guestline Hotel, Karakambadi Road, Tirupati, ✆ 9398936098.

LAND FOR SALE
■ Agricultural Land with Mango Crop Approx, Extent, 8 Acres in Bellamgovindapalli (V), Ekuttur (PO), Irala, Chittoor, 9700102494.

LESE
■ ఆహ్లాదకరమైన ప్రకృతి వడిలో స్టేహోమ్ నిమిత్తము నిర్మించిన బిల్డింగ్ తుడా ప్లాట్స్ మంగళం రోడ్డు తిరుపతిలో లీజుకు ఇవ్వడును. సంప్ర: 9491882135, 9849826984.

PLOTS FOR SALE
■ Tuda Approved Plots available in Bhanu & Sri Shakti Gardens,Near Fastest Growing Tirupati International Air Port Corridor, ✆ 9542003777.
■ అవిలాల పంచాయితీ ఆఫీస్ దగ్గర టెలిఫోన్ కాలనీలో ప్లాట్ 40 అం. (30x48) దక్షిణ ముఖం గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 8317588227, 9885450445.
■ తిరుపతి బస్టాండ్ నుండి 9 K.M.లో తాజ్ 5 స్టార్ హోటల్, రాహుల్ కన్వెన్షన్ సెంటర్, తనపల్లి సుబ్రహ్మణ్యం స్వామి టెంపుల్ దాటగానే కమ్మపల్లి దగ్గర వెంటనే ఇల్లు కట్టుకునే Plots & విద్యానగర్ కాలనీ పక్కన L.S.నగర్‌లో కొత్త అపార్ట్‌మెంట్‌లో 2BHK Flats అమ్మబడును. ✆ 9063731718.
■ తిరుపతి రేణిగుంట రోడ్డు హీరో హోండా మాస్టర్ ప్లాన్ రోడ్డుకి సమీపంలో సెమీ కమర్షియల్ 30 అం.లు నార్త్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 8143111079.
■ తిరుపతి, వేదాంతపురంకు సమీపంలో సర్వే 1లో తుడా ఫైనల్ అప్రూవ్ వెంచర్‌లో 50 అం.ల సౌత్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676847963.
■ తిరుపతి–శ్రీకాళహస్తి హైవే శ్రీఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన అయ్యప్ప గుడి ఎదురుగా ఇసుక తాగేలి వద్ద తుడ ఫైనల్ అప్రూవ్ వెంచర్‌లో వెస్ట్ ఫేస్ 60,55అం. ప్లాట్అమ్మబడును. 9676847963.
■ నెల్లూరు సిటీ బుజబుజనెల్లూరు ప్రశాంతి లేఅవుట్‌లో ప్లాట్లు మరియు వెంకటాచలంలో కమర్షియల్ ప్రాపర్టీ అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 94924 65627.

RENT / LESE
■ తిరుపతి శివజ్యోతి నగర్ డో.నెం.20/3/100-బి1 4 అంతస్తుల కమర్షియల్ భవనం 12,000 చ.అ. హాస్పిటల్స్,బ్యాంకులకు,ఆఫీసులకు,IT కంపెనీలకు&స్కూల్స్‌కు అద్దెకు/లీజు.9000278385.

TOLET
■ 3 BHK Flat for Rent, East Facing, 24 Hrs Water Facility, Interior, Car Parking Available, Garuda Gateway, Near TTD Arch, Upparapalli, Tirupati, 9573007974.
■ 3 BHK Flat East & West Facing Vasthu, Cupboards, 24Hrs Water,available for Rent/ Lease,Opp. Guestlinedays Hotel, Bank Employees Colony,Tirupati, 9848226551.
■ 3 BHK - 138, 1 Floor, Bairagi patteda, Tirupati. Vegetarians only Contact: 9182268256

Services

FOR SALE
■ Dell Laptop i3/5th Gen/4 GB Ram/500 GB HD/ 1 1/2 year old/Owner going UK, un used equal to New Laptop, 22,000 Rs. 3 M Warranty,S.V.Computers,8317509381,TPT.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9810515624, 8800496710

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

Wanted

■ Wanted Teachers LKG to 10th Class. All Subjects and IIT Maths CBSE Curriculum Sal: 15K to 35K, Mangalam, Tirupati, 9505439356.
■ Wanted Female Tele Callers, Qul: Degree/B.Tech/Any PG. Location: Tirupati, Salary+Incentives:12,000 to 20,000, Exp./Fresher. 9840381659.
■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. తిరుపతిలో పనిచేయుటకు గార్డ్స్ కావలెను. డ్యూటీ, జీతం: 9000–11000, సంప్ర: 8125223207, 7386263700.
■ We are hiring Software Faculty M/F, Q: BE/ME/M.ScCS/MCA,1-2Yrs,Teaching Exp. (Python, Java, Full Stack, Data Analyst) & Mkt Exe.(MBA), 7901238030, 7901238066.
■ MBBS, ఆయుర్వేదిక్ డాక్టర్లు,OP నర్సింగ్ హోం, హోం కేర్, పేషంట్లను తక్కువ ఫీజుతో చూచుటకు స్త్రీ/పు కావలెను. రిటైర్డ్ వారు కావలెను. తిరుపతి, 9182307077.
■ హాస్పిటల్ నందు పనిచేయుటకు MBBS, B.Sc నర్సులు, GNMనర్సులు Exp. People for Pharmacy, 10th, Inter హెల్పర్స్ (Helpers) కావలెను. ✆ 9440069646.
■ బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం, లీలా మహల్, M.R.పల్లి లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & భవానినగర్ హాస్పిటల్‌లో హౌస్ కీపింగ్ కావలెను. 9989139239, 8904040900.
■ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ సర్వీసింగ్ చేయుటకు హార్డ్‌వేర్ ఇంజనీర్ కావలెను, అనుభవం వున్న వారికి ప్రాధాన్యత, జీతం 9 నుండి 12 వేల రూ. సంప్ర: S.V. కంప్యూటర్స్, 8317509381,TPT.
■ హైదరాబాద్‌లో ఒంటరిగా నివసిస్తున్న ఒక వృద్ధుడికి ఇంటి పనిచేయడానికి ఏ బాదరాబందీ లేని 45 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ కావలెను. Ph: 6309331047
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985188111,9573633520.

■ Helios Agrotech OPC Private Limited, Tirupati requires a Sales Representatives - atleast 1 year Exp. in Fertilizer Industry (Sales), Business Development Managers- 3 Years in Fertilizer Industry, Zonal Manager- Min.10 Years in Fertilizer Industry. Share your Resume on heliosagrotech@gmail.com, Contact Cell: 9494328680, 9494748680.
■ తిరుపతి, బాలాజీ కాలనీలో లేడీస్ హాస్టల్‌లోనే ఉండి పనిచేయుటకు వంటమనిషి, క్లీనింగ్ లేడీస్, ఇంచార్జ్ (వార్డెన్) కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం. ✆ 7330793544.
■ గృహిణులకు శుభవార్త: ఇంటి వద్ద నుండే కంప్యూటర్ శిక్షణ పొంది, ప్రముఖ సంస్థలలో Work From Home ఉద్యోగాలు సాధించండి. Ph: 9063782378/ 9063601737
■ తిరుపతిలోని బట్టల షోరూం నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ 14,000/-+4 వీక్ ఆఫ్ + ESI + EPF కలవు. 9885295999, 9885125999
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K. Ph: 9640400073 / 9160900024
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. డైలీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 90596 63584, 95026 15217
■ ప్రముఖ బ్యాటరీ షాపు నందు పని చేయుటకు అసిస్టెంట్ సేల్స్ మేనేజర్స్ (ASM) కావలెను. Ph: 7981121926, 7981593818

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ఎటువంటి విశ్లేషణ, పరిశీలన చేయకుండా ప్రచురిస్తున్నాం. మా పాఠకులకు సూచన: ప్రకటనదారుల తరఫు లేదా క్లెయిమ్ చేసే వారితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ లావాదేవీలు, బ్యాంకు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■ Wanted Marketing Executives for Nandi Water Tanks for Tirupati District and Tamil Nadu, G.R. Polymers, Settipalli Ind. Estate, Renigunta Road, Tirupati, 9603742999.
■ హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించిన ఫుడ్ బిజినెస్ కొరకు ఫ్రాంచైజ్ మరియు ఇన్వెస్టర్స్ (పెట్టుబడిదారులు) కావలెను. Ph: 8500854710
■ ఆఫీసులో లెటర్స్ వ్రాయుటకు Tel/Eng చేతి వ్రాత బాగుండే స్త్రీ-పు/ఆఫీసు వర్క్, తమిళ్ చదవటం, మాట్లాడటం, Comp.నాలెడ్జి వున్న స్త్రీ-పు /పాంప్లెట్స్ పంచుటకు 18-30 Male కావలెను. S.V.మ్యారేజిలింక్స్, తిరుపతి, 8317509381.
■ కస్టమర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవటానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph:7995365999

సాక్షి హెల్త్‌కేర్

CARDIOLOGY
■ డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ).ప్రముఖ గుండెవైద్యనిపుణులు,సంపూర్ణ గుండె చికిత్స,2డిఎకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్,ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటి స్పెషల్ కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర.వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206 /ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183

CHEST PHYSICIAN
■ డా॥గండికోట గురుప్రసాద్, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసము,న్యూమోనియా,టి.బి,చూడబడును.సంప్ర:శ్రీసన్‌షైన్‌హాస్పిటల్,(రిలయన్స్ ఫుట్ ప్రింట్ ప్రక్కన) K.T. రోడ్డు, తిరుపతి,8099937393, 8099937392.
■ డా॥పి.తిరుమల,MD(చెస్ట్),శ్రీజగన్నాధ్ఎలర్జీ&చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు.ఆస్త్మా, ఆయాసం,దెమ్ము,దగ్గు,TB,కోవిడ్‌సమస్యలకుసంప్ర:భారతీకాలనీమెయిన్‌రోడ్డు,తిరుపతి, 9441174811.
■ డా॥ఎస్.సుబ్బారావు,MD(చెస్ట్)ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు, 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలెర్జీ & చెస్ట్‌హాస్పిటల్.DBRరోడ్డు,1వలైన్‌క్రాస్,నారాయణ కాలేజ్ వెనక,TPT, 0877-2254208, 7416110259.

DIAGNOSTIC CENTER
■ మెడల్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్,కిడ్నీ జ్వరాలకు పరీక్షలు. విటమిన్లు,రక్త,మూత్రపరీక్షలు,డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2డిఎకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలదు. 9666138962.

ENDOCRINOLOGIST
■ Dr.R.Manoj Kumar Reddy, DrNB, షుగర్ వ్యాధి,థైరాయిడ్ గ్రంధి&ఇతర హార్మోన్ వ్యాధుల ప్రత్యేక నిపుణుడు.జనని ఎండోక్రైన్ క్లినిక్, కోటకొమ్మల వీధి, తిరుపతి, ✆ 9030014507.

EYE CARE CENTRE
■ డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT.కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మదురై),Bangalore,Hyd, చెన్నైలో ప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's రీఇంబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ 2280488,9849012366,Time:9.30A.M-9P.M.

NEUROLOGIST
■ డా॥బి.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్చ) తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ,నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీకేర్, DBR హాస్పిటల్ వెనక,కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.
■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును. సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY
■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్–కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.